క్లుప్తంగా

సదస్సును జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఐలు నాయకులు

భువనగిరిటౌన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా న్యాయవాదుల సబ్ కమిటీ, ఐలు ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహిళా న్యాయవాదుల హక్కులపై నిర్వహించనున్న సదస్సును జయప్రదం చేయాలని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి బార్ అసోసియేషన్ ఎదుట న్యాయవాదుల హక్కులపై సదస్సు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఐలు జిల్లా సహాయ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, చింతల రాజశేఖర్ రెడ్డి, బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి మట్ట వెంకటేశ్వర్లు, సాంస్కృతిక కార్యదర్శి బొడ్డు కిషన్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

మోత్కూరు : సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని ఎస్ఐ డి.నాగరాజు అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని అంగడీ బజార్‌లోని శ్రీ ఆంజనేయ, సీతారాముల ఆలయ ఆవరణలో ఎన్ఆర్ఐ రాపోలు సుదర్శన్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం ఎస్ఐ డి.నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, దాత తల్లి రాపోలు సుగుణమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాపోలు పరందాములు, శోభారాణి, ఆలయ కమిటీ ప్రతినిధులు దంతూరి కృష్ణ, పల్లెర్ల వెంకన్న, మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సోంబాబు, అశోక్, నగేష్, సుదర్శన్, శివకుమార్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : బీఆర్ అంబేద్కర్ ఫొటోను కరెన్సీపై ముద్రించాలని కోరుతూ ఈ నెల 26న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని శనివారం పట్టణ కేంద్రంలో కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు పరిశురాం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జిల్లా అధ్యక్షుడు కొడారి వెంకటేష్, బట్టు రాంచంద్ర, సాయి కుమార్, శివ పిడుగు ఆశీర్వాదం, సురేష్, గడ్డం రాజు పాల్గొన్నారు.

ఎండిన పంటల పరిశీలన

మోటకొండూర్: మండలంలోని నాంచారిపేట, కదిరేణిగూడెం, ముత్తిరెడ్డిగూడెం గ్రామాల్లో ఎండిపోయిన వరి పొలాలను సీపీఐ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ , గాదెగాని మాణిక్యం, పైళ్ల రాంరెడ్డి, యాదవరెడ్డి, గంగాధర్ రాజయ్య, పైళ్ల లింగారెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు.

రైతు అభివృద్ధే ధ్యేయం

అడ్డగూడూరు : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మండలంలోని చిన్నపడిశాల గ్రామ పరిధిలోని బిక్కేరు వాగులో చెక్‌డ్యామ్‌లోకి గోదావరి నీరు చేరాయని మరో రెండు రోజుల పాటు నీరు విడుదల చేస్తామన్నారు. సింగిల్ విండో బ్యాంక్ ద్వారా యాసంగిలో 7 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నపడిశాల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోవర్దన్ రెడ్డి, జానకీపురం గ్రామ శాఖ అధ్యక్షుడు ననుబోతు సమ్మయ్య, అంబటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సద్గురు బుచ్చిదాసు ఆశ్రమ వార్షికోత్సవం

యాదగిరిగుట్ట: పట్టణంలోని సద్గురు బుచ్చిదాసు బ్రహ్మ విద్యా గీతాశ్రమ వారికోత్సవాన్ని శనివారం ఆశ్రమ పీఠాధిపతి శంకరానందగిరి స్వామిజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో యజ్ఞం నిర్వహించారు. అఖిల భారత దేవాలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడు కమలానంద భారతీ స్వామిజీ, అప్రేమేయానంద గిరి స్వామిజీ, హరితీర్థ స్వామిజీ, వీరనందబ్రహ్మచారి, ప్రకాశినంద గిరి సరస్వతి స్వామిజీలు ప్రత్యేక పూజలు చేశారు. ఆశ్రమ ట్రస్టు సభ్యులు బొంగు రమేష్‌గౌడ్, మురళిగౌడ్, నరేష్‌గౌడ్, గోద శ్రీరాములు, ఎన్.రాధకృష్ణ, గండయ్య పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

బీబీనగర్: జగిత్యాల జిల్లాలో లైంగికదాడికి గురైన ఆశా వర్కర్‌కు న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆశా వర్కర్లతో కలిసి నిరసనర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాడి శ్రీనివాస్, యాదమ్మ, కిరణ్, ఆశ వర్కర్లు భవాని, అనురాధ, లావణ్య, స్వప్న, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీలో నెలకొన్న తాగు నీటి సమస్యను పరిష్కరించాలని బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ మజాహర్ డిమాండ్ చేశారు. శనివారం భువనగిరిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాగు నీటి సమస్య పరిష్కారం కోసం సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు ఇస్మాయిల్, రిజ్వాన్, ఫేరోజ్ తదితరులు ఉన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

జిల్లావ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సన్మానించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఆటలు, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



భువనగిరి : గిరిజన బాలికల కళాశాల వసతి గృహంలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థినులు, లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు



భూదాన్‌పోచంపల్లి : జలాల్‌పురంలో కేక్ కట్ చేస్తున్న మహిళలు



భువనగిరి : మహిళలను సన్మానిస్తున్న దక్షిణేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు



భూదాన్‌పోచంపల్లి : పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు



చౌటుప్పల్ : న్యాయమూర్తి మహతీవైష్ణవిని సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు



మోత్కూరు : బీజేపీ ఆధ్వర్యంలో..



అడ్డగూడూరు : పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చౌటుప్పల్ : పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న వెన్‌రెడ్డి రాజు



బీబీనగర్: రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ మహిళా నాయకులు



చౌటుప్పల్ : మహిళా కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న సీఐ, ఎస్ఐలు



మోటకొండూర్ : మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న నీట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు



రాజాపేటలో..



యాదగిరిగుట్ట: మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో..



మోత్కూరు : సాయి చైతన్య పాఠశాలలో..



రామన్నపేట : కార్మికులను సన్మానిస్తున్న సీఐటీయూ నాయకులు



యాదగిరిగుట్ట : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



అడ్డగూడూరు : గురుకుల పాఠశాలలో..



చౌటుప్పల్ రూరల్ : సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో..



భువనగిరి : బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో..

మహిళలు తమ హక్కుల సాధనకు ఉద్యమించాలి



మాట్లాడుతున్న బట్టుపల్లి అనురాధ

వలిగొండ : మహిళల తమ హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కళాకారుల భవనంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలపై జరుగుతున్న హింసచట్టాల అమలు అనే అంశంపై నిర్వహించిన సెమినార్ లో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కర్నాటి మత్స్యారాణి, శీలం ఇందిరా, కల్కూరి లక్ష్మమ్మ, గర్దాసు నర్మద, మెట్టు లక్ష్మమ్మ, దుబ్బ లత, ములుపోజు కవిత, మాద్గుల కృష్ణవేణి, అపర్ణ, సిర్పంగి స్వప్న, గొలనుకొండ వరమ్మ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

భువనగిరిటౌన్ : మహిళలకు చట్టాలపై అవగాహన అవసరమని న్యాయవాది ఎం. రేణుక అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని స్వర్ణకార వీధిలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన సబిత బండి జంగమ్మ, బబ్బూరి అంజమ్మ, పుల్లూరి పద్మ, చిక్క ఉమా, ఎర్ర అనూష, దాసరి రాణి, తుమ్మల కస్తూరి. తస్లీమా, షాహిన్, సజ్మా పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

యాదగిరిగుట్ట: పట్టణానికి చెందిన బొమ్మన బోయిన రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. క్రాంతి యూత్ అధ్యక్షుడు వాసం రమేష్ ఆధ్వర్యంలో శనివారం బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు రాజేశ్వర్‌రెడ్డి, చిరంజీవి, కన్నా రాజు గౌడ్, ముత్యాలు, మధుకర్ పాల్గొన్నారు.

విద్యుత్ స్టార్టర్, వైరు చోరీ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందని కొంగరి ఎల్లయ్య వ్యవసాయ బావి వద్ద శుక్రవారం రాత్రి విద్యుత్ స్టార్టర్, వైరును గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. వీటి రూ.10వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు పేర్కొన్నాడు.

కేసుల పరిష్కారంలో రాజీయే రాజమార్గం



చౌటుప్పల్ : మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మహతీవైష్ణవి



రామన్నపేట : లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష

చౌటుప్పల్ : కేసుల పరిష్కారంలో రాజీయే రాజమార్గమని చౌటుప్పల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు న్యాయమూర్తి మహతీవైష్ణవి అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఇరువురు కక్షిదారులు పంతాలను పక్కనబెట్టి కేసులను రాజీ చేసుకోవాలని సూచించారు. రాజీ ద్వారా ఏ ఒక్కరో గెలిచినట్టుకాదని ఇరువురు గెలిచినట్టేనని తెలిపారు. రాజీ చేసుకోవడంతో ఇరువురికి ఆర్థిక భారంతో పాటు సమయం కలిసివస్తుందన్నారు. పోలీసులు, న్యాయవాదులు కేసుల రాజీపట్ల మరింతగా దృష్టి పెట్టాలని సూచించారు. లోక్‌అదాలత్‌ను కక్షిదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు తాడూరి పరమేష్, ప్రతినిధులు ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, మహిపాల్ రెడ్డి, పిట్టల భిక్షమయ్య, జక్కర్తి శేఖర్, కానుగుల వెంకటయ్య, ఎండి.ఖయ్యూం పాష, అల్లి స్వాతి, గంగదేవి జ్యోతి పాల్గొన్నారు.

రామన్నపేట : రాజీమార్గమే రాజమార్గమని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష అన్నారు. శనివారం రామన్నపేటలో నిర్వహించిన లోక్ అదాలత్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కోర్టుల చుట్టూ తిరిగితే చివరికి ఒక్కరే గెలుస్తారన్నారు. రాజీపడితే ఇద్దరు గెలిచిన వారవుతారన్నారు. క్షణికావేశంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దు కోవడం మంచిదని తెలిపారు. భూవివాదాలలో పంతాలకు పోతే డబ్బులు, సమయం వృధా కావడమే కాకుండా ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. లోక్ అదాలత్‌లో 165 కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ పి.మల్లయ్య, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు ఎండీ మజీద్, న్యాయవాదులు జినుకల ప్రభాకర్, మామిడి వెంకట్‌రెడ్డి, దంతూరి సత్తయ్య, నోముల స్వామి, సుక్క శ్రవన్ కుమార్, నాతి రమేష్ వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

సాగునీరందించి ఆదుకోవాలి

సంస్థాన్ నారాయణపురం: మండలానికి సాగునీరందించి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య అన్నారు. మండల కేంద్రంలో శనివారం పార్టీ మండల కార్యవర్గ సమావేశాన్ని కలకొండ సంజీవ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ పాలమూరు- రంగారెడ్డి, ఎస్ఎల్‌బీసీ సొరంగ పనులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. మూసీ జలాలు మండలానికి తీసుకువచ్చే ప్రతిపాదనను పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. కృష్ణా జలాలనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, పొట్ట శంకరయ్య, వీరమల్ల యాదయ్య, సుర్వి నరసింహ, పల్లె మల్లారెడ్డి, నల్లవెల్లి ముత్యాలు, ముత్యాల అంజయ్య తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష పుష్పార్చన



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలోని శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించారు. దేవాలయ నిర్మాణ ధర్మకర్తలు, మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కోట అంజిరెడ్డి, ఉత్సవకమిటీ గౌరవ అధ్యక్షుడు పాక నర్సింహాయాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవకమిటీ సభ్యులు భోగ చంద్రశేఖర్, గట్టు పాండురంగారెడ్డి, రంగ మధు, నూకల లింగస్వామి, కోట భూపాల్ రెడ్డి, మట్టిపల్లి ఐలయ్య, వేణుగోపాలచారి, నవీన్, లింగస్వామి, దిలీప్, కోట సత్తిరెడ్డి, చంద్రారెడ్డి, కట్కూరు వెంకటేష్, పురుషోత్తంరెడ్డి, కోట లత, చుక్క మంజుల, కర్నాటి భార్గవి, పట్నం పారిజాత, అర్చకుడు వంశీకృష్ణమా చార్యులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మధుకృష్ణ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా మార్చాలన్నారు. పీహెచ్‌సీలో ఒక్కరే డాక్టర్ ఉండటం వల్ల రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదనపు మెడికల్ ఆఫీసర్‌తో పాటు గైనకాలజిస్ట్ పోస్టును భర్తీ చేయాలన్నారు. నాణ్యమైన వైద్యసేవలందించాలని కోరారు. కార్యక్రమంలో దుబ్బాక జగన్, మంచాల మధు, లక్ష్మిపతి, బుగ్గ లక్ష్మయ్య, యాదగిరి, సన్నీ, దేవిగారి మహేశ్ పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



ఆలేరు రూరల్ : గురుకుల బాలికల పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆలేరురూరల్ : మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని గురుకుల పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలోపాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, ఎంపీ ఎజాజ్, పూల నగయ్య, కూళ్ల నర్సింహులు, ఎగ్గి యాదగిరి, శ్రీశైలం, శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, సతీష్, భాస్కర్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

పట్టణ కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో శనివారం జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ నిర్వహకులు మైదం భాస్కర్ పేరపు ఆనంద్, కుంతావత్ కమలాకర్ పాల్గొన్నారు.

ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం అందజేయాలి

భువనగిరిటౌన్ : ఎండిపోయిన పంట పొలాలకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం మండల కమిటీ సమావేశాన్ని జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. రైతు సమస్యల పరిష్కారానికి ఈ నెల 27,28, 29 తేదీల్లో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, అబ్దుల్లాపురం వెంకటేష్ , మైసయ్య , మోటె ఎల్లయ్య , కొండపురం యాదగిరి, బొల్లెపల్లి లీల, ఏదునూరి వెంకటేష్ , పాండాల అంజయ్య , నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్ధిరాజు పాల్గొన్నారు.

పద్మశాలి మహా సభను విజయవంతం చేయాలి

వలిగొండ : హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న అఖిల భారత పద్మశాలి మహాసభను జయప్రదం చేయాలని పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు సత్యనారాయణ అన్నారు. శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహా సభ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో తవుటం నరహరి, సాయిని యాదగిరి, దొంత శంకరయ్య, గర్దాసు నర్సింహ, గంజి బాలనర్సింహ, ఐటిపాముల కుమార్, ఐటిపాముల ప్రభాకర్, మిర్యాల భాస్కర్, వెంకటేశం, ఒంగరి రమేష్, విఘ్నేష్, గంజి వెంకటేశ్వర్లు, ఝలగందుల లెనిన్, దొంత శ్యామ్ సుందర్, రచ్చ సంతోష్, మధు, శేఖర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని నీర్నెముల ప్రాథమికోన్నత పాఠశాలలో 1999 -2006 మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వేడుకల్లో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వెంకన్న, రాణి, శారద, రూప, ఝాన్సీ, భాస్కరాచారి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామంలో చైతన్య గ్రామర్ స్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పంతంగి భాస్కరాచారి, ఇంచార్జ్ శ్రవణ్‌కుమార్, ఉపాధ్యాయులు జ్యోతి, రుక్మిణి, కల్యాణి, పద్మ, సుజాత, సరిత, వనిత, మనీషా, లావణ్య, అఖిల తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

చౌటుప్పల్ : ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మున్సిపల్ కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పన, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమనగోని దీపిక అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వీరనారీమణి ఐలమ్మను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మహిళలు సరైన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో నాయకురాళ్లు నూనె మాధవి, పోలోజు గాయత్రి, రేవళ్లి స్వప్న, గోశిక నీరజ, ఊడుగు విజయలక్ష్మి, ముత్యాల పుష్ప, వనం జయశ్రీ, పిల్ల అంజమ్మ, ఊదరి శారద, నాగమణి, కృష్ణవేణి, గాయత్రి, బొడ్డు పద్మ, రేణుక, మహేశ్వరి, ఇందిర, జ్యోతి, లక్ష్మి, లావణ్య పాల్గొన్నారు.



చౌటుప్పల్ : చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ మహిళా నాయకురాళ్లు

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

భువనగిరిటౌన్ : ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని స్నిగ్ధ కాలనీ హౌసింగ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కాలనీ కమ్యూనిటీ హాల్ లో జరిగిన అసోసియేషన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే నష్టాలను ప్రతిఒక్కరికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే నష్టాలపై ఈ నెల 14న కాలనీలోని చిన్నారులకు వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ప్లాస్టిక్ రహిత కాలనీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని కాలనీ వాసులు ప్రతిజ్ఞ చేశారు.సామాజికవేత్త విశ్రాంత ఉపాధ్యాయులు వెల్లంకి పురుషోత్తం రెడ్డి రూ. 5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి రఘుపతి, కోశాధికారి వెల్లంకి పురుషోత్తం రెడ్డి, సభ్యులు వెంకట్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి. రత్న బాలరాజు పలువురు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.